
# పురుషుడికి పురిటి నొప్పులు

ప్రియబాంధవి



**అన్ని ఊళ్ళలో లాగే అక్కడా తూర్పునే ఉదయిస్తాడు సూర్యుడు.**

కాని కిట్టనివాళ్ళు మాత్రం అక్కడ పట్టపగలే చుక్కలు పొడుస్తాయంటారు ఆ ఊరు వాళ్ళు (అవును మరి- ముగురాడువారు కూడని ఊరేది కనుక?)

ఆ ఊరు మహా పట్నం కాకపోయినా, పల్లె మాత్రం కాదని చెప్పడానికి అనేక దాఖలాలున్నాయి. ఊరన్న తర్వాత ప్రజలుంటారు కదా! అలా ప్రజలున్న ఊళ్ళో రోగాలుంటాయి కదా! ఆ రోగాలకి వైద్యం చెయ్యడానికి— ఎన్ని రకాల రోగాలుంటే అందరు డాక్టర్లు పడుతున్నారు. అలాగే ఆ ఊళ్ళో డబ్బుల చాలీ చాలని బీదా బిక్కీ వంటి మధ్య తరగతి ప్రజకి ఆ ఊరు డాక్టరుగారే అప్పులిస్తుంటారు. అందు చేత ఎక్కువ మంది ప్రజ ఆ డాక్టరు వద్దకే వెళ్తుంటారు. ప్రజలలో రోగాలు ప్రవేశించినట్లే రాగ ద్వేషాలూ ఉదయిస్తాయి. ఇంతో అంతో ఆస్తి పాస్తులూ వుంటాయి తగువులాడుకొనేందుకు వీలుగా! ఆ తగువులూ, ధర్మాలూ లేకపోయినా—అవి సృష్టించడానికైనా కొందరు కంకణం కట్టుకోకపోతే 'ధర్మ సంస్థాపన' జరిగేదెలా? న్యాయాన్యాయాల్ని రకరకాలుగా చెప్పి తీర్పులు పెట్టి, మూడు కోర్టులూ తిప్పడానికి కోర్టులంటూ ఉండాలి కదా! అలా ఉన్న కోర్టులంట తిప్పడానికి (ప్రజల్ని) న్యాయవాదులు అవతరించాలి కదా. అలా ఓ న్యాయవాదిగారూ ఉన్నారు ఆ వూళ్ళో. ఇంకా కొంతమంది అలాటి వారు ఉన్నా- అందరిలోనూ వీరు మిన్న- అని ప్రతీతి ఆ ఊళ్ళో. ఎందుకంటారా? ఎంతటి హంతక-నరాంతకుడైనా బోనులో నిలబెట్టి- అపర హరిశ్చంద్రుడని బుజువు పరచి- న్యాయానికి ముసుగు కప్పే 'చేవ' ఉన్న జగజెట్టి ఆయన! ఇలాగే యింకా దేశాన్ని, ప్రజల్ని ఉద్ధరించడానికి 'సంభవామి యుగే యుగే' అన్నట్లు నాయకులూ వినాయకులూ అవతరించిన పుణ్యస్థలి అది.

అనేక విధాలుగా ప్రజల్ని ఉద్ధరించడానికి ఉన్న అధికార, అనధికార వర్గాలలో ఒక్క పురుషులేనా? .. అమ్మమ్మ...! ఎంత మాట? వారి సహధర్మచారిణులు లేందే ధర్మాచరణ సాధ్యమా? ధర్మం నాలుగు పాదాలా నిండొక్కుకుని నడవాలంటే స్త్రీ రెండు పాదాలూ కలియుండేదిలా సాధ్యం? అది నేతిబీరకాయ వంటిదని నేను మీకు చెప్పాలా?

ఆ ఊరి పెద్దల ధర్మపత్నులు అవగా— డాక్టరు సతీమణి, ప్లీడరు ధర్మపత్ని, షాహుకారిగారి సతి, కంట్రాక్టరు దేవేరి, ఇంజనీరు రాణి... ఇలా అనేకమంది పెద్దల ధర్మపత్నులంతా ఏకమై ధర్మాన్ని నాలుగు పాదాలా నడిచేటట్లు 'బేలన్స్' చేస్తున్నారు ఆ ఊళ్ళో.

అది ఏ విధంగా నంటే— వీరంతా 'ఇరుగమ్మా, పొరుగమ్మా!' అంటూ ముందడగోడల సమావేశాలు చేస్తారా? చస్!— ఇవ్వల్, కదూ? అందుకని ఆలోచించి బ్రహ్మాండమైన ప్లాన్ వేసి ప్రజల సొమ్ముతో— ఓ మాంచి బిల్డింగు కట్టించి— ఆగే! మధ్యలో మీ ప్రశ్న లేవిటండీ?— "ఎవరు కట్టేరూ?" అంటూను!— ఆ ఇంజనీరుగారు ప్లాన్ వేసేరు— ఈ కంట్రాక్టరుగారు కట్టేరు— చెరిసగాయస్వాహా! ఈ మాత్రం లోకజ్ఞానం లేకుంటే ఎలా? అలాంటి మంచి బిల్డింగుని ఓ శుభ ముహూర్తాన, త్యాగశీలి, భరతమాత అనుంగు బిడ్డ అయిన ఒక 'మాత' పేరు పెట్టి— మంత్రిగారిచేత ప్రారంభోత్సవం చేయించి, ఫోటోలు తీయించుకుని— ఎలాగ? మంత్రిగారి మెడలో పూలమాల వేస్తూ కొందరు. వారికి ప్రక్కలా నిల్చుని చేతులు వేసి కొందరూ, వేయించుకుని కొందరూ, అవి పేపర్లో వేయించి! ఘనంగా ఉత్సవాలు జరుపుకున్నారు! ఏదైనా ప్రజల సొమ్ముతో జరిపితే ఘనంగానే వుండాలి కదా మరి! ఇలాటి ఘనమైన భవనంలో— మహిళామండలి సభ్యులంతా అతి ఘనంగా ప్రవేశించినవారై తమ మన తను తగినట్టుగా కార్యక్రమాలు (బ్లో హాట్, బ్లో కోల్డ్) జరుపుకో సాగేరు.

# పు॥ పురిటినొప్పులు

తమ తమ భర్తలు— అధికార, అనధికారు అందరూ కార్యార్థమన్నా, అనగా ధర్మసంస్థాపనకూ, వారణోపాసనకూ బైటకు వెళ్ళిపోగా— ఈ మహిళా మండలి సభ్యులు ధర్మాన్ని నాలుగు పాదాలా ఎలా నడిపించాలా అని తీవ్రంగా చర్చించుకొంటూ... ఏవరింటో ధర్మం ఎలా భ్రష్టమైపోతోందో— ఏ లోగిట్లో ధర్మపత్ని—సారీ భార్య అందాం— ధర్మాన్ని ఎలా అపభ్రంశం చేస్తోందో... ఇవన్నీ అనేకానేకాలుగా చర్చించి- ధర్మ సంస్థాపనకు ఇతోధికంగా సేవ చేస్తుంటారు.

ఇంతలో మహిళా సంవత్సరం రానే వచ్చింది. ఈ శుభ అవసరాన వారంతా ఎన్నో రకాలుగా వేడుకలూ, వినోదాలూ జరుపుకని వాటికి తమ తమ 'ధర్మపతుల్నీ' ఆహ్వానించి మరీ ఘనంగా- 'ఖానా, పీనా— మజా'గా జరుపుకున్నారు. ఎన్ని జరుపుకున్నా వారందరికీ ఏదో లోటుగానే ఉంది. ఇవన్నీ ప్రతి ఏటా జరిగేవే వింతేమీలేదు. కాని ఈ ఏడు ఏదైనా విశేషమైనదీ, ఇంతవరకూ ఎవరూ సాధించలేనిదీ, చిరస్థాయిగా నిలిచేది- మహిళా లోకం అంతా— తామూ తమ మహిళా మండలినీ తలుచుకుని, సువర్ణాక్షరాలతో లిఖించి నిత్యం జపం చేసుకునేలాగ ఉండే ఘనకార్యం చేయాలని ఏకగ్రీవంగా తీర్మానించేరు.

అయితే ఆ ఘనకార్యం ఏదో వారికి తోచలేదు. రోజూ సమావేశమై—ముందుగా స్త్రీల సమస్యలేమిటి? అని చర్చించసాగేరు. స్త్రీ విద్య... మరీ పాతవిషయం. స్త్రీ వివాహం— వరకట్న నిర్మూలన— .. ఎంతోమంది ఉపన్యాసాలూ, ఎన్నో నిర్మూలాల పత్రికలలో ఫొటోలూ, చూసి, చదివి, విని చెవుల్లో పుట్టలు మొలుస్తున్నాయి. విధవా వివాహాలు— ఏనాడో కందుకూరి పుణ్యం కట్టుకొన్నదే. కులాంతర, మతాంతర, భాషాంతర, దేశాంతర వివాహాలు— రోజూ ఇలా టిప్రకటనలు చదవలేకపోతున్నాం. మరి? — 'ఉమెన్స్ లిబ్' హాట్ — హాట్‌గా ఉన్న సమస్యే. కాని ఎందుకొచ్చిన శ్రమ? తమ పూజ్యపురుషులు ఏదో ఇంత ఘన కార్యంచేసి కొంత వారణ్యం తమ ఎదుట వేస్తుంటే హాయిగా అనుభవించక- పైగా పెత్తనం తమదే నాయె! ఇంక మరి ఏ లిబ్' కోసం శ్రమపడాలి? ఎవరో బలహీనవర్గాల వారికోసం తమ కెందుకు శ్రమ? వారికి వేరే నాయకులు—నడుం కట్టుకుని కుర్చీలు వదలటంలేదు. ఆ 'లిబ్'లోదే కద సమాన హక్కుల గోల. ఇది నిజమేకాని తమకు ప్రస్తుతం అందుబాటులో లేని 'హక్కు' ఏముంది గనుక? పగలంతా తమ తమ కార్యాలయాల్లో పులుల్లా అందర్నీ గడగడలాడించి- అందరి నెత్తినా చేతులు వేసి సంపాదించిన 'వారణ్యం' సాయంత్రానికి తమ ధర్మపతులు తమ పాదాల ముందు అర్పించి దేవీప్రసన్నం చెసుకోందే రాత్రి గడవదే! ఇక ఏ హక్కులకీ పోరాటం...? ఇలా చర్చిస్తుండగా 'తళుక్కు'న మెరిసింది ఓ ఆలోచన డాక్టరు సతీమణి మెదడులో!

"అవును! అది తమకు జరుగుతూన్న గొప్ప అన్యాయం. అక్రమం. పక్షపాత బుద్ధితో జరుగుతూన్న దురాచారం. తరతరాలుగా తమ స్త్రీ జాతి పురుషుని అహంకారానికీ, దౌర్బల్యానికీ లొంగిపోతూనే ఉంది. ఈసారి ఇలా జరగకూడదు. దీనికి విరుగుడు కావాలి" ఇలా ఆలోచిస్తూ — ఆవేశంతో అపర కాళికలా విజృంభిస్తూన్న ఆమెను చూసిన ప్రమద గణాలకే భయం వేయసాగింది. అప్పటికే ఆమె నిశ్చయించింది!... అసలు విషయం తెలుసుకోనేందుకు ఆమెను శాంతింప జేసిన వారంతా— విషయం విన్నతర్వాత, వారూ ముక్తకంఠంతో—"అవును! దురాచారమే. బ్రహ్మదేవుడు- సృష్టికర్త అయిన వాడు కూడా పురుషుడే కాబట్టి ఈ పక్షపాతం. సరస్వతమ్మ చేతికో వీణా, నాలుగుపుస్తకాలూ పారేసి — ఆమె ఒకమూల 'టిం-టిం' అంటూ వీణ మీటుతూ కూర్చుంటే— ఈ మహానుభావుడు ఇష్టారాజ్యంగా సృష్టి జరిపేస్తున్నాడు. ఇది సహింపరానిది. అవునులే! తోటి ఆడదైనా— ఆ వీణాపాణికి ఏంపట్టింది? ఆమె ఎప్పుడైనా కన్నదా?— మోసిందా? ఆమెకేం తెలుసు? సాటి స్త్రీల ప్రసవవేదన! గొడ్రాలికేం తెలుసు బిడ్డల్నికనటం?

ఈ గర్భం రావటానికి మూలపురుషుడు —పురుషుడేకదా! పోనీ గర్భం వచ్చిందే అనుకుందాం— స్త్రీ పురుషుల్లో ఇద్దరికీ గర్భం రాదుకదా. ఎవరికో ఒకరికి తప్పదు కాబట్టి పక్షపాతియైన పురుష బ్రహ్మ స్త్రీకే ఆ భారాన్ని అంటగట్టేడు! ఆ తొమ్మిది నెలలూ ఏదోలా భరిస్తాం అనుకోండి (గట్టిగా 'వద్దు' అనకండి. ఈ సమయంలోనే కదా మొగుడ్ని దూరాన్నే ఉంచి, ఊరిస్తూ, మురిపిస్తూ మనకు కావల్సినవన్నీ రాబట్టుకోవాలి. కోరికలన్నీ తీర్చుకోవాలి. ఇదే ఛాన్సు మనకి అన్ని సేవలూ చేయించుకునేందుకు!) ఈ రోజుల్లో పురుషుడు, "బేఫికిర్"గా తిరుగుతాడు. అతగాడికి ఈ భారం ఏం తెలుస్తుంది? పోనీ ఆ తర్వాతనైనా చీకూ — చింతా ఉండాలా? అదీలేదు. ఆ ప్రసవం వచ్చే ముందు మనకే ఎందుకావేదన? అప్పుడైనా అతడు కొంత బాధ్యత తీసుకోవద్దూ? ఇది మరీ దురన్యాయం! దుర్భరం! సుఖం అంతా పురుషుడిదీ—వేదన స్త్రీదీనా? టట్! వీల్లేదు. పురుషుడూ స్త్రీతో సమంగా — ఈ గర్భానికి, కారకుడు గనుక — అధమం ప్రసవ సమయంలోనైనా వేదన పడాల్సిందే! ఇంతవరకూ జరుగుతూన్న ఈ దురన్యాయం అరికట్టాలి పురుషుడి అహంకారం మరీ మరీ మితిమీరిపోతూంది. ఇది అణచాలి.

## కాస్మోస్-1174 ప్రయోగం

నూతన కృత్రిమ భూ ఉపగ్రహం "కాస్మోస్-1174" ను మొన్న సోవియట్ యూనియన్ ఏప్రిల్ 21న అంతరిక్షంలోకి ప్రయోగించింది.

దీనిలో బాహ్యాంతరిక్ష ఇతోధిక పరిశీలనకు అవసరమైన శాస్త్రీయ పరికరాలు వున్నాయి.


ఈ ఉపగ్రహం భూమికి 1035 కిలో మీటర గరిష్ఠ ఎత్తులో, 387 కిలో మీటర్ల కనిష్ఠ ఎత్తులో, 65 8 డిగ్రీల వాలులో ప్రతి 98 6 నిమిషాలకొకపర్యాయం భూప్రదక్షిణం చేస్తుంది.

ఈ ఉపగ్రహం అప్పుడే నిర్ణీత శాస్త్రీయ ప్రయోగాలను నిర్వహిస్తూవుంది. ఈ ఉపగ్రహం అందించిన సమాచారాన్ని కంప్యూటింగ్ కేంద్రాలు విశ్లేషిస్తూవున్నాయి.

హస్తప్రయోగము • నపుంసకత్వము
సెక్సు హాస్పిటల్ *

దురభ్యాసాలకు లోనై దాంపత్య సౌఖ్యం అనుభవించలేనివారు వెంటనే సంప్రతించండి!
డా॥ A. పూర్ణచంద్రరావు
(సెక్సు స్పెషలిస్టు) N.D. F.N.F.U (CEYLON) R.A.M.P
గవర్నరుపేట.. మ్యూజియం రోడ్.. విజయవాడ.2. (A.P.)
ముఖవ్యాధులకు ప్రత్యేక చికిత్స
VTS/P/84

సినీ క్విజ్ పోటీ
తెలుగు సినీ క్విజ్ పోటీలో పాల్గొని రూ. 5,000 ల నగదు బహుమతులు గెలవండి! పోటీలో పాల్గొన్న సభ్యుల్లో ప్రతి నెలలో 5గురికి ఉచితంగా బెంగుళూరు నగర పర్యటన అవకాశం!! ఉచిత ఎంట్రీల కొరకు 30 పై. స్వంత చిరునామా కవరుతో వెంటనే వ్రాయండి.
విజయ బుక్ వరల్డ్,
40/1, ఏ.వి. రోడ్డు, బెంగుళూరు-2.

సత్యం...మధురం...సుందరం
కొత్త 3-బ్యాండ్ల ఫిలిప్స్ ఫియెటా

అది కూడా తక్కువ ధరలో 365/- *మాత్రమే
సర్వశ్రేష్ఠమైనదానినే మీరు పొందాలని మా వాంఛ.
* సిఫారసు చేయబడ్డ వెల, ఎక్సైజ్ డ్యూటీతో సహా, స్థానిక పన్నులు అదనం. ఫిలిప్స్
పన్నులు అదనం
ఆథరైజ్డు
ఫిలిప్స్ డీలర్సు
ఆడియో విజన్,
ఫోను : 76369
ప్రకాశం రోడ్డు,
విజయవాడ-2.




# పు॥ పురిటినొప్పులు

స్త్రీని విలాస వస్తువుగా వాడుకునే పురుషుడు ప్రసవవేదనలో భార్యతో పాలుపంచుకున్ననాడు తెలిసొస్తుంది- ఇన్నాళ్లూ స్త్రీ ఎంత నరకం అనుభవిస్తూందో?

ఈ విధంగా మహిళా మండలి సభ్యులంతా ఒక నిర్ణయానికొచ్చేరు. స్త్రీతో పాటు ఆమె గర్భానికి కారకుడైన పురుషుడు కూడ ప్రసవ వేదన పడాలి. పడితీరాలి! అలా జరిగిన నాడు నారీ లోకమంతా ఆచంద్ర తారార్కం తమను వేనోళ్ల కొనియాడి అంజలి ఘటిస్తారు. పురుషుడి అహం అణుగుతుంది. ఈ మహిళా సంవత్సరంలో తీసుకున్న నిర్ణయం ఇంతవరకూ ఏ దేశంలోనూ, రాష్ట్రంలోనూ తీసుకుని ఉండలేదు. ఆ ప్రతిష్ఠ, గౌరవం, తమకే దక్కాలి. ఇలా ఎంతో ఆవేశంగా, ఉత్సాహంగా మహిళా మండలి సభ్యులంతా ఏకగ్రీవంగా నిర్ణయం తీసుకున్నారు.

"మరి ఇది సాధించడం ఎలా?" అన్న ప్రశ్న వేసేరు న్యాయవాది గారి సతీమణి. అమితోత్సాహంతో నిర్ణయం తీసుకున్న సభ్యులంతా తెల్లముఖాలు వేసేరు- పోసేరు కోటంగు లేకుండానే! "మరి ఎలా?" అన్నదే అందరి ముఖాలలోనూ కన్పించే క్వశ్చన్‌మార్క్. మహిళామండలి సెక్రటరీ గారయిన డాక్టరుగారి సతీమణి వైపు చూసేరు ప్రెసిడెంటు గారయిన ఎమ్. ఎల్. ఏ గారి ధర్మపత్ని. ఆమె భర్త శాస్త్రజ్ఞుడు కాబట్టి, మానవ శరీర శాస్త్రం క్షుణ్ణంగా తెలిసినవాడూ కనుక, ఏదైనా ఉపాయం ఆలోచించమని డాక్టరుగారి సతీమణి పై ఆ భారాన్ని ఉంచేరు అంతా కలిసి. ఆమెలోనూ 'ఏదోచేయాలి' అనే తీవ్రమైన తపన ఉన్న కారణంగా సరే అన్నారు.

ఆ రోజుకు మండలి సభ చాలించింది. డాక్టరుగారి భార్య తన జాయింటు సెక్రటరీగారయిన న్యాయవాది భార్యతో కలిసి తీవ్రంగా చర్చించుకుంటూ ఇల్లు చేరేరు.

* * *

"ఇన్‌క్విలాబ్! జిందాబాద్! స్త్రీల హక్కులు వర్ధిల్లాలి! పురుషలోకం డౌన్ డౌన్! పురుషుల దురాగతాలు నశించాలి!

మగవాడి దౌర్జన్యం నేలరాయాలి! స్త్రీ జాతికే విజయం! దిగ్విజయం!" ఇలా నినాదాలు చేస్తూ నారీలోకమంతా మహా సముద్రంలా ఊరేగింపుతో కదిలేరు.

అందరికీ ముకుటాయమానం ముందు వరుసలో చేతిలో త్రివర్ణ జెండా ఎగరేస్తూ భద్రకాళిలా నడుస్తోంది డాక్టరు పద్మిమణి. ఇరు ప్రక్కలా—న్యాయవాది భార్య కుడి భుజం(గం)లా, ఎడమ ప్రక్క ఇంజనీరు భార్యవిసవ శంఖంపూరిస్తూ... వీనా—లతో మహిళా మండలి సభ్యులంతా ముందు వరుసల్లో పరవళ్లు త్రొక్కే బ్రహ్మపుత్రలా— ఉరకలు వేస్తూ, కదం తొక్కుతూ, పదం పాడుతూ, పృథివి అంతా గజగజలాడేలా మహా సేనా వాహినిగా ముందుకు సాగి పోయేరు. అటు చూసినా నారీ సమూహమే! ఏవంక చూసినా మహిళా ప్రవంతి, ఏదిక్కు చూసినా తెగువ గాంచిన ముగువల మహా ప్రవాహం. పదండి ముందుకు — పదండి తోసుకు— పదండి పోదాం—అంటూ ప్రళయ ఘోషతో కదిలిపోయేరు.

జరుగుతూన్న ఈ అక్రమానికి కర్త, స్రష్టి కర్త. అతన్నే పోయి కలవేద్దాం—ఈ అక్రమం ఏమిటని నిలదీద్దాం— అని తీర్మానించుకొన్నారు నారీలోకమంతా. "పరమేష్టి కాడతను పక్షపాతి" అంటూ ఉద్రేకంగా ఏవరడ్డుపడినా ఎదురులేని రామ బాణంలా దూసుకుపోయేరు బ్రహ్మలోకానికి. ఆడది తల్చుకొంటే చేయలేని దేముంది? "ముగుదల్ నేర్వగరాని విద్య కలదే ముద్దార...", అన్నాడొక కవి. మొగాడే కావచ్చుకాని- ఉన్న మాటకి ఉలుకెందుకు? తప్పేముంది? ఒప్పుకోవాల్సిందే!

బ్రహ్మలోకం అంతా దద్దరిలేలా నినాదాలతో అక్కడికి చేరేరు ఈ నారీ లోకం.

బ్రహ్మదేవుని సింహాసనానికి ఒక్కప్రక్కగా హంస వాహనంపై వీణ వాయిస్తూ కన్పించిన నలువరాణిని పరవశంగా చూసి- చతుర్ముఖుడికి ఏవైపు వెళ్లి చెప్పాలా అని కొంత తికమకపడి-అంతా చుట్టుముట్టేసరికి, వాణి ఆశ్చర్యపోయింది. బ్రహ్మ తబ్బిబ్బయేడు. వెర్రి ముఖాలు వేసి చూస్తున్న చతుర్ముఖుడ్ని చూసి తమ ఫిర్యాదులు చెప్పుకుని, దీని కేమంటావ్? అంటూ అంతా ఏక కంఠంతో సంజాయిషీ అడిగేరు. వాగ్దేవి భర్తకు నోట మాట రాలేదు! వాణి సరేసరి!!

ఎలాగైతేనేం గొంతు పెగల్చుకుని— "ఇంతకూ మీరు కోరేదేమిటి?" అనగల్గేడు బ్రహ్మయ్య.

"మాకు గర్భానికి కారకుడైన పురుషుడు కూడ మాతో సమంగా పురిటి నొప్పులు పడాలి ఇదే మా కోరిక" అన్నారు వారు.


"తథాస్తు!" అంటూ ఇంకా అక్కడే వుంటే మీరింకా ఏం ఇంకేం కోరికలు కోరి తన పీకలమీద తెస్తారో అనే భయంతో తన వాహనం ఎక్కి 'తుర్రు' మన్నాడు వెర్రి బ్రహ్మ. వాణి నవ్వుకుంది! బ్రహ్మయ్య పిరికితనానికో— నారీలోకం కోరికకో?

* * *

విజయోత్సాహంతో నారీలోకం అంతా నలుదిక్కులూ దద్దరిల్లేలా నినాదాలు చేస్తూ భూలోకానికి తిరిగొచ్చేరు ఉత్సాహంతో ఊరూరా విజయ దుందుభులు మ్రోగించేరు. ఇప్పుడు పురుష పుంగవుల ముందు మరీ ధాటీగా, మరీ గర్వంగా, నడవసాగేరు గర్భవతులు. మహిళా మండలి సభ్యులకు గర్వం ధరించి తిరగడంతో మరీమొజ్జైంది. వారి అహం వర్ణనాతీతం.

డాక్టరుగారి సతీమణికి అది ప్రసవ సమయం. తమ నర్సింగ్ హోంలో ఏర్పాట్లు ఘనంగా జరిగేయి. నర్సులు హడావుడిగా తిరుగుతున్నారు. డాక్టరుగారు మాత్రం రివాల్వింగ్ చైర్‌లో రిలాక్సింగ్‌గా కూర్చున్నారు- తనకు రాబోయే నొప్పులకు సిద్ధం అన్నట్లు. అతని అసిస్టెంట్లు, మిగతా పనులు చూస్తున్నారు. సినిమా హీరోలా మేకప్పులు కూర్చి కంపౌండరు మందులు కలిపే హడావుడిలో జలతరంగిణి వాయించేస్తున్నాడు. ఇలా అంతా వివరి హడావుడిలో వారున్నారు.

ఒక కప్పు స్ట్రాంగ్ 'నెస్ కెఫీ' త్రాగి రడీ అనుకున్నారు డాక్టరుగారు. అతని సతీమణికి నొప్పులు ప్రారంభమయేయి. లేబర్ రూమ్‌లో హడావుడిగా ఉంది. ఇంతలో కంపౌండింగ్ రూమ్‌లో 'ధణ - ధణ — ధణ' మంటూ పెద్దగా గాజు సామాన్లు పగిలిన చప్పుడయింది. డాక్టరు గారు గభాల్న లేచి ఆ రూమ్‌లోకి పరుగెత్తారు. సీసాలూ, బీకర్లూ, టెస్ట్ ట్యూబులూ, ద్రవాలూ చిందరవందరగా పడి ఉన్నాయి. కంపౌండరు కడుపు పట్టుకుని అమ్మా ముడ్చుకుపోతూ గట్టిగా కేకలు వేయసాగేడు. డాక్టరుగారు గభరాపడి వెంటనే అతన్ని బెడ్ మీదకు చేర్చి పరీక్ష చేయసాగేరు. అతడు కాళ్లూ, చేతులూ కొట్టుకో సాగేడు. అతడిలో ఏ లోపమూ కన్పించలేదు డాక్టరుగారికి- పోనీ 'ఎపిలెప్సీ' ఏమో అంటే అలాంటి లక్షణాలు లేవు. 'ఎపెండిసైటిస్' లాంటిదీ అన్పించటం లేదు. 'గేస్ట్రిక్ ట్రబుల్' కూడా లేదు. మరి



డా॥ ఎ. వి. కె. రావ్ B. A.
వైద్యవిద్వాన్, వైద్యాచార్య, సెక్స్‌స్పెషలిస్ట్.

వివాహము చాలదా చేయ నవసరం లేదు. హస్త ప్రయోగం, నరముల బలహీనత, శీఘ్ర స్ఖలనములకు ఆయుర్వేద చికిత్స.
పోస్టు ద్వారా చికిత్స కలదు.
రావూస్ క్లినిక్,
టి. బి. రోడ్, తెనాలి.
ఫోన్ : 700 — 1010




పోస్టల్ కోచింగ్‌ద్వారా
ఉత్తీర్ణులు కండి.
VII క్లాసును 1979 లో ఉత్తీర్ణులైనవారు 1981 ఇంటర్‌కు అర్హులు. 1975 లో ఎస్.ఎస్.సి. ఉత్తీర్ణులైనవారు లేదా 1977లో ఇంటరు ఉత్తీర్ణులైనవారు 1980 బి.ఎ./బి.కాం. [లేటు ఫీజుతో]కు అర్హులు.
గ్రాడ్యుయేట్లందరు బి. యిడి. / ఎం. ఏ. ఫైనల్‌కు అర్హులు
ప్రాస్పెక్టసుకు రు. 5 M.O చేయండి.
ఉషా ఈవెనింగ్ కాలేజి,
[రిజిస్టర్డు]
1—7—378, బకరం రోడ్,
ముషీరాబాద్, హైదరాబాద్—48.
H O. టి నగరం, మద్రాసు-17.

# పు॥ పురిటినొప్పులు

అర్థాంతరంగా ఈ అవాంతరం ఏమిటో అర్థం కాలేదు ఆయనకు.

ఇంతలో లేబర్ రూమ్‌లోంచి 'కేర్' మంటూ బిడ్డ ఏడుపు వినిపించటంతో డాక్టరుగారు అటు పరుగెత్తారు. అంతలోంచి నర్సు నవ్వుముఖంతో 'కంగ్రాట్స్' చెప్తూ పనసపండు లాంటి కొడుకని చెప్పింది. డాక్టరుగారి ముఖం వెయ్యి వోల్టుల బల్బులా వెలిగింది. అతడు తిరిగి కంపౌండింగ్ రూమ్ కొచ్చేసరికి అతడు మామూలుగా 'మందు' కలుపుకోసాగేడు! డాక్టరుగారి తలలో పాపిల్లర్లు తిరగసాగేయి. అతను స్పృహ కోల్పోయి ఉన్నపాటుగా పడిపోయేరు. తిరిగి తెలివి వచ్చేసరికి తాను బెడ్‌మీద ఉన్నా, హాస్పిటల్లో గుసగుసలు బయలుదేరినట్టు వినిపించింది.

"ఇది నిజమా?" అనుకున్నారు నీరసంగా డాక్టరుగారు.

బాబు పుట్టిన వార్త విని మహిళా మండలి సభ్యులంతా డాక్టరుగారి సతీమణిని చూడటానికి వచ్చేరు. వింతో ఆనందంగా కన్పించవలసిన తమ సెక్రటరీ గారి ముఖం వాడిపోయినట్టుంది. బాలింతరాలి విచారానికి కారణం ఏమై ఉంటుంది? తనను చూడవచ్చిన వారిని చూసి ఆమె నవ్వబోయింది. కాని ఆమె గుండె కలుక్కుమంది. 'క్రేడిల్'లో బాబు కేరింతాలు కొడుతున్నాడు. ఆమె స్తబ్ధంగా ఉండిపోయింది. జాయింటు సెక్రటరీ గారయిన న్యాయవాదిగారి సతీమణికి ఆమె వైఖరి అర్థం కాలేదు. దగ్గరగా వచ్చి చెవిలో — విషయం ఏమిటని అడిగేరు. అప్పటికీ — ఆమె కూడా గర్భవతే! అత్యంత ఆప్తురాలూ, సన్నిహితురాలూ కనుక— నీరసంగా ఉన్నా ఆమె చెవిలో గుస-గుస సమాధానం వినిపించింది. అంతే! సంగతి విన్న న్యాయవాదిగారి సతీమణి గుండె గుభేల్ మంది! పాపం అసలే ఆమెది ద్వితీయం! డెలివరీ రోజులు దగ్గరకొచ్చేయి. అమ్మో! వింత ఆపదిష్ఠ? — బ్రహ్మయ్య కొంప ముంచేడు!!

మహిళా మండలి అత్యవసర సమావేశం జరిగింది. అతి ముఖ్యులైన కొందరే హాజరయేరు ఆ రోజు. విషయం గూఢంగా, గంభీరంగా చర్చించేరు. మంచి చెడ్డలు బేరీజు వేసేరు. ఏకాభిప్రాయానికి వచ్చేరు. తిరిగి బ్రహ్మదేవుడి దగ్గరకు పరుగెత్తారు. వెళ్లి, వెంటనే తన వరాన్ని ఉపసంహరించుకోకపోతే అక్కడే ధర్నా చేస్తున్నారు, ప్రాయోపవేశం చేస్తామని హఠం వేసుకు కూర్చున్నారు.

వీణాపాణి కిలకిల మంది. ఆమె వంక అంతా గుర్రుగా చూసేరు. పాటి ఆడది తమను కించపరుస్తుందా? ఎంతగీర్వాణం? (అసలు—ఆమె గీర్వాణి కదా!) బ్రహ్మయ్య బుర్ర గోక్కున్నాడు. గెడ్డం పీక్కున్నాడు.

ఏమైనా సరే— వరం ఉపసంహరించుకోకపోతే— స్త్రీ హత్యా మహాపాతకం తప్పదన్నారు అంతా. లోక కళ్యాణార్థం 'సరే' అన్నాడు ఆ దిజాడు.

* * *

"అదేమిటలా సోఫాలోనే నిద్రిస్తూ కలలు గంటున్నావా?" అన్నారు ఆమెను లేపి 'టై' విప్పుకుంటూన్న డాక్టరుగారు తన సతీమణితో.

కళ్లు తెరిచేసరికి ఎదురుగా భర్త నవ్వుతూ కన్పించటంతో— 'హమ్మయ్య!' అని తనను తాను చూసుకుని—

"ఆ! ఏదో పీడకల" అంది ఏదో పెద్ద భారాన్ని దింపుకున్నట్లు.

## ఈ పుట

నేను చిమ్మిన సిరాను
నిలుపుకున్నది ఈ పుట
నేను చిమ్మిన శ్వాసను
నింపుకున్నది ఈ పుట.
ఇక్కడే ఈ పుటలోనే
చిక్కబడ్డాయి కాలం అడుగులు
ఇప్పుడే ఈ అంచుపైనే
ఎత్తుతున్నాయి స్వేచ్ఛల గొడుగులు
ఇంకిపోయిన జీవితాలను
ఈ పుట వెలికితీస్తుంది.
ఊటలు రేపే ఆశయాలను
ఈ పుట ఆహ్వానిస్తుంది.

— డా॥ సి. నారాయణరెడ్డి